విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 07, నవంబర్ 2024

కారును ఢీకొన్న పెద్దపులి..

విశాలాంధ్ర - రుద్రవరం: రుద్రవరం రేంజ్ పరిధిలోని నల్లమల అడవిలో అహోబిలం వెళ్లే ప్రధాన రహదారిలో పెద్దపులి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు పూర్తిగా దెబ్బతినింది. అందులో ప్రయాణిస్తున్న 5మంది ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. స్థానికుల వివరాల మేరకు బుధవారం అహోబిలం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ప్రధాన రహదారిలో పెద్దపులి కోతులను తరుముతూ వెంటపడగా కోతులు రహదారికి అవతలకు పరిగెత్తాయి. వాటి వెంట పడిన పెద్దపులి రోడ్డుపై వెళుతూ అదే సమయంలో వస్తున్న కారును హఠాత్తుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెద్దపులి తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడిన పెద్ద పులి అడవిలోకి వెళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న రుద్రవరం రేంజి సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తు జావలి, సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు రిస్కీ టీంతో గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రీమియం చెల్లించి, ఇన్సూరెన్స్ చేసుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: రైతులు రబీలో సాగుచేసిన పంటలకు డబ్బులు ప్రీమియం కట్టి ఇన్సూరెన్స్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పంటల బీమా ప్రధానమంత్రి పసల భీమా యోజన మరియు వాతావరణ ఆధారిత బీమా పథకం మార్గదర్శకాలకు సంబంధించి వివరాలు తెలిపారు. శనగ పంటకు ఎకరానికి రూ.84 రూపాయలు, జొన్నకు ఎకరానికి రూ.59, మినుము ఎకరానికి రూ.48, వేరుశెనగ రూ.64, ఉల్లి రూ.90 డిసెంబర్ 15లోగా ప్రీమియం కట్టాలన్నారు. వరి పంటకు ఎకరానికి రూ.126 రూపాయలు డిసెంబర్ 30వ తేదీలోగా ప్రీమియం కట్టాలన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ నందు డబ్బులు ప్రీమియం కట్టి ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు రైతులు గ్రామ రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - అవుకు: మండలంలోని కునుకుంట్ల గ్రామ పొలిమేరలో ఉన్న కనుమ పెద్దమ్మ ఆలయం వద్ద ఉన్న మలుపులో లారీ అదుపు తప్పిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఏపీ 35 ఎక్స్ 3636 నెంబర్ గల లారీ కునుకుంట్ల గ్రామంలోని రైతులతో కొనుగోలు చేసిన మొక్కజొన్న ధాన్యమును లోడు చేసుకుని కర్నూలుకు బయలుదేరింది. మార్గ మధ్యంలో కనుమ పెద్దమ్మ ఆలయం వద్దకు రాగానే మలుపు వద్ద లారీ అదుపుతప్పింది. పరిస్థితిని గమనించిన డ్రైవర్ చాకచక్యంగా లారీని ఆపి ముందుకు వెళ్లకుండా టైర్లకు రాళ్ళను అడ్డు వేయగా లారీ ఆగింది. లారీ ఆగకుండా ఒక్క అడుగు ముందుకు వెళ్లి ఉంటే దాదాపు 200 అడుగుల లోతులో ఉన్న జలాశయంలోనికి పడిపోయేది. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి కొండ మీది గ్రామాలైన కునుకుంట్ల, ఉప్పలపాడు, జూ నూతల, కొండమ నాయన పల్లి, తండాలకు లారీ నిలిచిపోయిన కారణంగా మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాలకు బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన మంత్రి బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె: అమెరికాలో వారం రోజులు పాటు రాష్ట్రంలో పెట్టుబడులు పరిశ్రమల స్థాపన కోసం పర్యటించిన మంత్రి నారా లోకేష్ అమరావతికి వచ్చారు. ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి సభ్యులతో కలిసి ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడులు పరిశ్రమలు తీసుకు రావడానికి విశేష కృషిచేసిన నారా లోకేష్‌ను అభినందించారు.

రైతులకు పెట్టుబడి సాయం తక్షణమే ఇవ్వాలి

విశాలాంధ్ర -పాణ్యం: మండలం వీఆర్వో బిరేంద్ర కుమార్ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏపీ రైతు సంఘం మండల కన్వీనర్ బోయ ఎల్లకృష్ణుడు మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సహాయం అందిస్తామని ప్రకటించారని, ఇంతవరకు రైతుల ఖాతాలో జమ చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు. ఖరీఫ్ సీజను దాటి రబి సీజన్ వచ్చినా ప్రభుత్వం పెట్టుబడి సహాయం చేయకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారు. అందువల్ల తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన రూ.20 వేల పెట్టుబడి సహాయం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిని పంటలు దిగుబడి రాక వచ్చిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయక రైతుల ఆర్థిక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రబిసీజన్లో రైతులు సాగు చేసుకుంటున్నా పంటలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే భీమా సొమ్మును భరించి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు పుల్లయ్య, నరసింహులు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ బండల కోసం తప్పని కష్టాలు

- ప్రధాన రహదారిలో వచ్చి తీసుకు వెళుతున్న వినియోగదారులు
- ఇబ్బంది పడుతున్న వృద్ధులు, దివ్యాంగులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: నేటి ఆధునిక సమాజంలో గ్యాస్ పొయ్యి లేని కుటుంబాన్ని ఊహించలేము. నిత్యవసరాలలో ఒకటి అయిన గ్యాస్ బండ లేకుంటే ఏ ఇంటిలో తిండిలేని పరిస్థితి నెలకుంటుందంటే ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. అలాంటి గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బుకింగ్ చేసుకున్న సిలిండర్ల కోసం గంటల తరబడి గ్రామాలలో ప్రధాన రహదారుల మీద ఎదురుచూపులు తప్పడం లేదు. వినియోగదారులు చాలా చోట్ల రహదారుల పక్కన ఖాళీ సిలిండర్ల ఉంచి గ్యాస్ సిలిండర్లా బండి కోసం (ఆటో) గంటల తరబడి ఎదురు చూస్తున్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండ్రంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డెలివరీ బాయ్స్ ఇండ్ల వద్దకు వెళ్లి గ్యాస్ సిలిండర్లు ఇవ్వకుండా గ్రామాలలోని ప్రధాన రహదారి వద్దనే పంపిణీ చేస్తున్నారు. దీంతో ఒంటరి మహిళలు, వృద్ధులు, నిండు సిలిండర్ను బరువును మోయలేని వారు చెప్పలేని బాధలు పడుతున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి నెలకొంది. వినియోగదారులకు నిండు సిలిండర్లను అందించేటప్పుడు తూకం వేసి ఇవ్వాలని నిబంధన ఉన్న అవేమీ డెలివరీ బాయ్స్ పట్టించుకోకపోవడంతో ఎన్ని కేజీల గ్యాస్ ఉన్నదో అంతు పట్టడం లేదు. ఒక్కొక్క సిలిండర్ మీద రూ.40 నుండి 50 రూపాయల వరకు అదనపు వసూలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ తనిఖీలు లేకపోవడంతో డిస్ట్రిబ్యూటర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి ప్రతి ఇంటివద్దకు డెలివరీ బాయ్ వెళ్లి గ్యాస్ సిలిండర్ను తూకం వేసి ఇచ్చెల చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

విద్యుత్ ఛార్జీలు పెంచడం సరికాదు : సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-డోన్ : ట్రూ ఆప్ చార్జీల సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై వేస్తున్న అదనపు భారాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల బారాలను తగ్గించాలని, 6 వేల కోట్ల ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలన్నారు. విద్యుత్ ఛార్జీలా భారాలను తగ్గించే వరకు పోరాడతామని అన్నారు. రాష్ట్ర ప్రజలు వరదలు, విష జ్వరాలు, కరువుతో అనేక రకాలుగా ఇబ్బం దులు పడుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపడం దారుణమన్నారు.గత ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజలపై భారాలను మోపిందని, ప్రజలు బుద్ధి చెప్పారనిగుర్తు చేశారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలను వసూలు చేయడం ద్వారా ఒక్కొక్క యూనిట్కు అదనంగా 1.32 పైసలు వినియోగదారులపై భారం పడుతుందన్నారు. మొత్తంగా 6.72 కోట్ల విద్యుత్తు బారాన్ని ఈ రాష్ట్ర ప్రజలపై పడుతుందని ఆవేద వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్తు సర్దుబాటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి బి.నారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి మోట రాముడు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ పాల్గొన్నారు.

స్మశాన వాటికలో కల్వర్ట్ కాలువ తవ్వడం ఆపాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : జూపాడుబంగ్లా పొలిమేరలోని పాములపాడు మండలంలోని కృష్ణరావు పేటలో ఉన్న 500 కుటుంబాల మైనార్టీ సోదరులకు అర్థ ఎకరాపొలంలో స్మశానమా అని ఏ విధంగా వారికి సరిపోతుందని సీపీఐ నాయకులు రమేష్ బాబు తెలిపారు. అర్థ ఎకరంలో కూడా కాలువ పేరుతో ఆక్రమణకు గురి చేస్తున్నారని జాతీయ రహదారి అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాని, మైనార్టీ వారికి రెండు ఎకరాలలో స్మశాన వాటికకు భూమి కేటాయించాలన్నారు. తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌ని వారు కోరారు. బుధ బుధవారం జుపాడు బంగ్లా మండలం పొలిమేరలోని,పాములపాడు మండలంలోని కృష్ణరావు పేట గ్రామ మైనార్టీ దూదేకులతో కలసి జూపాడు బంగ్లా మండలం పోలీమేరలో స్మశాన వాటిక ఉన్నందువలన జూపాడు బంగ్లా తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కి వినతి పత్రం అందించి, వారి సమస్యలను వివరించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఏం రమేష్ బాబు మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కృష్ణరావు పేట గ్రామానికి చెందిన మైనార్టీ,దూదేకులకు చెందిన 500 కుటుంబాలు ఉన్నాయని వారికి అర ఎకరం లో స్మశానా వాటిక గత 30 సంవత్సరాలనుండి ఉన్నదన్నారు. ఇప్పుడు జాతీయ రహదారి అధికారులు మైనార్టీలను సంప్రదించకుండా ఏకపక్షంగా అధికారులు సాగునీటి కాలువ తవ్వడానికి సిద్ధపడటం వల్ల దాదాపు 20సెంట్లు దాకా స్మశానం పోతుందన్నారు. తక్షణమే వారికి ప్రత్యామ్నాయంగా రెండు ఎకరాల స్మశానాన్ని కేటాయించి భూమి ఇవ్వాలన్నారు. వక్ఫుబోర్డ్ భూములు అన్యాకృతం అవుతున్నాయని అయినా కూడా మైనారిటీల జీవితాలు మారడం లేదన్నారు. సీపీఐ మండల నాయకులు పుల్లయ్య, రమణ, గ్రామ మైనార్టీ నాయకులు సైపుదిను, మూర్తు జవలి, భాష తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం

విశాలాంధ్ర - రుద్రవరం: మండల పరిధిలోని నరసాపురం ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వము లక్షలాది రూపాయలను నాడు నేడు కింద మంజూరు చేసింది. ఇందులో భాగంగానే అధికారులు ప్రహరీ గోడ నిర్మాణానికి కేవలం పిల్లర్ మాత్రం వేసి మధ్యలోనే పనులను నిలిపివేశారు. దీంతో ఉన్నత పాఠశాల ఆవరణమంతా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు వెళ్లే విద్యార్థుల క్షేమం కోసం ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాలను తిరిగి ప్రారంభించి ప్రహరీ గోడను నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సిమెంట్ లేకపోవడంతోనే ప్రహరీ గోడ నిర్మాణం పనులను, వంటశాల గది నిర్మాణం పనులను నిలిపివేశామన్నారు. సిమెంట్ రాగానే తిరిగి పనులను ప్రారంభిస్తామన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: విజయనగరం జిల్లాలో నవంబర్ 27 నుండి 30 వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర 49వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని భువన విజయం జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను ధనుంజయ్ విడుదల చేశారు. కళాశాల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా కోశాధి కారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి హరి స్వామి, నంద్యాల పట్టణ నాయకులు తరుణ్ పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సమావేశం

- డమ్మీలుగా మార్చుతారా అంటూ సర్పంచ్‌లు ఆగ్రహం
- నిధులు ఇచ్చిన ఫలితంలేదన్న జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం నందు మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా బుధవారం జరిగింది. ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై సభ్యులు మండిపడ్డారు. నిధులు కేటాయించిన వినియోగించుకోలేని దుస్థితిలో అధికారులు ఉన్నారంటూ జడ్పీ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ చట్టం నిబంధనల ప్రకారం ఉన్నపలంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులను తొలగిస్తున్నారని, నాణ్యమైన భోజనము విద్యార్థులకు ఎందుకు అందించడం లేదంటూ విద్యాశాఖ అకౌంటెంట్ ను చైర్మన్ నిలదీశారు. ఉమ్మాయిపల్లి తాండలో నూతన అంగన్వాడి భవన కేంద్రా నిర్మాణానికి నిధులు కేటాయించిన వినియోగించుకోలేని దుస్థితిలో ఉన్నారని పంచాయతీరాజ్ ఏఈ పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండా గ్రామాలలో ఎలా నూతన సిసి రోడ్లు వేస్తారంటూ సర్పంచులు నిలదీశారు. సర్పంచులు లేకుండా ఇటీవల గ్రామ సభల ద్వారా నూతన సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ ఇలా చేస్తారని కనీసం అధికారులు ప్రోటోకాల్ పాటించరా అంటూ నిలదీశారు. మండల సమావేశంలో తహశీల్దార్ బాలిఈశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్ వి.కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి పులి ప్రకాష్ రెడ్డి సర్పంచులు ఎస్వి నారాయణరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శివ శంకరుడు, అధికారులు విధిశాఖ ఏఈ ప్రసన్నాంజనేయులు, ఉద్యాన శాఖ అధికారిని ధరణి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి జ్యోతి, పంచాయతీరాజ్ ఏఈ అన్వర్ హుస్సేన్, ఆర్ అండ్ బీ ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ప్రధాన రహదారి

విశాలాంధ్ర - రుద్రవరం: ప్రైవేటు నిర్మాణాల కోసం కొందరు వ్యక్తులు ప్రభుత్వానికి సంబంధించిన ఆర్అండ్‌బీ ప్రధాన రహదారులను సైతం ఆక్రమించుకుంటూ నిర్మాణాలను చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని ఎల్లావత్తుల గ్రామానికి సమీపంలో ఆర్అండ్‌బీ ప్రధాన రహదారికి సంబంధించిన స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని ప్రైవేటు వ్యాపార నిమిత్తం గ్రావెల్ ను తోలించి భూమిని చదును చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఆర్అండ్‌బీ ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రభుత్వము స్థలాన్ని కేటాయిస్తుంది. ఆ స్థలంలో భవిష్యత్తులో రోడ్డు విస్తరణకు ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. అందుకు విరుద్ధంగా ప్రభుత్వం కేటా యించిన స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని నిర్మాణాలను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించాలని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఫిషరీస్ జె.డి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బెస్త సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకి వినతి పత్రం సమర్పించారు. బెస్త సంఘ నాయకులు మార్కెట్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నదని, ఉమ్మడి జిల్లా కర్నూలులో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నంద్యాల కేంద్రంలో నిర్వహించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నంద్యాలలో నిర్వహిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు పాణ్యం సుబ్బయ్య, జిల్లా నాయకులు ప్రసాద్, వెంకటేశ్వర విద్యా మందిరం కరస్పాండెంట్ వెంకటరాముడు, బుజ్జి పాల్గొన్నారు.

ఎంపీని సన్మానించిన చెరుకుచర్ల దంపతులు

విశాలాంధ్ర - మిడుతూరు: మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామానికి చెందిన చెరుకు చెర్ల రఘురామయ్య సోదరుని కుమారుడు శేషఫణి శర్మ నందికొట్కూరు పట్టణంలోని మున్సిపాలిటీలో వర్కర్‌గా విధులు ముగించుకొని ఇంటికి వెళ్లే తరుణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి బుధవారం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి బాధితుడని పరామర్శించారు. అనంతరం చెరుకు చర్ల రఘురామయ్య, ఆయన సతీమణి రామ తులసమ్మ దంపతులు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ని వారి గృహంలోకి సాదరంగా ఆహ్వానించి పూలమాల వేసి దుశ్యాలుతో దృశ్యాలువతో సత్కరించారు. చెరుకుచర్ల రఘురామయ్య మాట్లాడుతూ ఎంపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికై పార్లమెంటులో గళం విప్పి మాట్లాడడం, ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో గళం విప్పి ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దేశం తరపున వెళ్లడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరికి సాంప్రదాయ బద్ధంగా చెరుకుచెర్ల దంపతులు చీరే సారే పండ్లు అందించారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శ్రీ వాసవి విద్యాసమాజం గౌరవ అధ్యక్షుడు మురికి వేణుగోపాల్, అధ్యక్షులు క్రిష్ణం శివప్రసాద్ అధ్యక్షతన కళాశాల 43 వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ రఘురామ్,ఇంటర్ కరస్పాండెంట్ ఆర్ఎస్ రమణ, కమిటీ సభ్యులు పుల్లారెడ్డి, సత్యనారాయణ, శేషయ్య, నరసింహా, చాణిక్య, ప్రిన్సిపల్ షాబుద్దీన్, ఓబులేసు, విశ్రాంత అధ్యాపకులు అన్నా సత్యనారయణ, ప్రభాకర్ రెడ్డి, భగవాన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మహేశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణల పేరుతో భయభ్రాంతులకు గురి చేయొద్దు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్ఎల్ఎన్ శిక్షణల పేరుతో ఉపాధ్యాయులను భయ భ్రాంతు లకు గురి చేయడంతో పాటు మానసిక వేదనలకు గురి చేయడం ఎంత వరకు సబబని ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు డి.మౌలాలి, ఎం.ఆజం బేగ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగిరిపల్లి శిక్షణా కేంద్రంలో చనిపోయిన ప్రధానోపాధ్యాయులు రత్న కుమార్‌కి కుటుంబానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆ కుటుం బాన్ని అన్ని విధాల ఆదుకోవాలని తెలిపారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.శివశంకర్, రాష్ట్ర కార్యదర్శులు ఈవీ గోపాలకృష్ణ ఇక్బాల్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు సుదూర ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని ఎన్నిసార్లు తెలిపినప్పటికీ ప్రభుత్వం, అధికారుల మొండి వైఖరితో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఉపాధ్యాయులకు ఎలాంటి నష్టం వాటిల్లిన పక్షంలో పోరాటాలకు సిద్ధమన్నారు.

పెట్టుబడి సాయం తక్షణమే అందజేయాలి

విశాలాంధ్ర - మిడుతూరు : ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుకు రూ.20.వేల పెట్టుబడి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారని, వెంటనే హామీని అమలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సమితి నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన మిడుతూరులోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా సమితి నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజను దాటి రబీ సీజన్ వచ్చినా ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందించకపోవడం శోచనీయమన్నారు. మండలంలో 17 గ్రామ పంచాయతీ పరిధిలో 80 వేల ఎకరాల సాగు భూమి ఉందనిన్నారు. అలగనూరు రిజర్వాయర్ కట్ట నిర్మాణానికి రూ.32 కోట్లు ఖర్చు అవుతుందని జిల్లా కలెక్టర్ అంచనా వేయడం జరిగిందని, తక్షణమే నిధులు కేటాయించి, అలగనూరు రిజర్వాయర్ ద్వారా మిడుతూరు మండలంలోని 10 గ్రామాలకుకు లిఫ్ట్ ఇరిగేషను మంజూరు చేసి మండలంలోని గ్రామాలకు సాగు, తాగునీరు ఇవ్వాలన్నారు. తహశీల్దారు శ్రీనివాసులుకి వినతి పత్రం అందజేశారు. వడ్డే సుధాకరు, తొగట తిరుపాలు, కాటపోగు సోమన్న, వీపనగండ్ల శ్రీధరు, సి.బాబు, శ్రీని వాసులు గోకారి, ఆంజనేయ గౌడు, మహిళా నాయకురాలు ఎస్‌బిబి, అమినాబి శాంతమ్మ, పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ భూములను పరిరక్షించాలి : ఇన్సాఫ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మైనార్టీ సమస్యలపై ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వక్ఫ్ బోర్డ్ భూములను పరిరక్షించాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిరక్షించాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా తంజీమ్ ఇన్సాఫ్ 11వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఇన్సాఫ్ సీనియర్ నాయకులు ఎస్.సలాంఖాన్ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సీనియర్ నాయకులు ఎస్. రియాజ్, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. జిలాని భాష, జిల్లా నాయకులు ఎస్. మజీద్ మియా, డప్పు ఖలీల్, ఎస్.మాబాష, ఎస్ కలాం, ఎస్ మమ్మద్ అలీ, ఎస్ సిద్దిక్ బాష డి.గోకారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా తంజీమ్ ఇన్సాఫ్ 2013 ఉత్తర ప్రదేశ్ లోని అలీఘర్ రాష్ట్రంలో దేశంలో మైనార్టీలకు విద్య, ఉపాధి కోసం ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు అనేక రాష్ట్రాలలో మైనార్టీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఇన్సాఫ్ కే దక్కుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై అనేక సందర్భాల్లో దాడులు చేస్తూ వారి ఆస్తులను ధ్వంసం చేస్తూ దేశంలో ఏం జరిగినా అవి మైనార్టీలపై ఆరోపణలు గుప్పిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ నాయకులు ఎస్. రషీద్, ఎస్.మాబు, సూర్య బాబు, ఎస్.నాయబ్ బాష, మధు, బాష, రఫీ తదితరులు పాల్గొన్నారు.

విజై బాబు ఆసుపత్రిలో భారీ అగ్ని ప్రమాదం



విశాలాంధ్ర బ్యూరో- నంద్యాల : పట్టణం శ్రీనివాస్ నగర్‌లోని మోర్ సూపర్ మార్కెట్ పైన ఉన్న విజై బాబు ఆసుపత్రిలో భారీ అగ్ని ప్రమాదం జరి గింది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఆసుపత్రిలోని ఐసీయూలో షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగినట్లు ఆసుపత్రి సిబ్బంది పేర్కొన్నారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వెంటనే అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న అగ్ని మాపక దళ సిబ్బంది మంటలను ఆర్పి పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న ముగ్గురు రోగులకు గాయాలయ్యాయి. వారితో పాటు ఆసుపత్రిలోని రోగులను ఇతర ప్రయివేటు ఆసుపత్రులకు అంబులెన్సుల ద్వారా పోలీసులు తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హుటా హుటిన బయలుదేరి అగ్ని ప్రమాదం జరిగిన ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ వి జైబాబుని అడిగి తెలుసుకున్నారు.

సీపీఐ నాయకుని పరామర్శించిన జిల్లా నాయకులు

విశాలాంధ్ర - నందికొట్కూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిపిఐ నందికొట్కూరు పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనివాసులును బుధవారం సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా నాయకులు రఘురామమూర్తి పగిడాల మండలం ఆయన స్వగ్రామం పాతకోట గ్రామానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తాము అండగా ఉంటామని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. వీరితోపాటు పగడాల మండలం కార్యదర్శి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

సీపీఐ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర -దేవనకొండ: మండల కేంద్రమైన దేవనకొండ నందు సిపిఐ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణచే భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం దేవనకొండలో సిపిఐ కార్యాలయం వద్ద నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమాజ స్థాపన ధ్యేయం గా నిత్యం శ్రామిక వర్గ, పీడిత ప్రజల కోసం శ్రమించే కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి పార్టీ శ్రేయోభిలాషులు, సాను భూతిపరులు విరాళాలు ఇచ్చి తోడ్పాటు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, ఆవుల శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప జిల్లా కార్యవర్గ సభ్యులు రాజసాహెబ్, గురుదాస్, విరుపాక్షి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్.కృష్ణయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు నం౼సింహులు, వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు కృష్ణ, రవి, భాస్కర్, రామంజి, వీరస్వామి, హరిచంద్ర, మధు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని సచివాలయం-3, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, మోడల్ స్కూళ్లలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సచివాలయం-3లో ఉద్యోగులు హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కార్యాలయంలో ఒక ఉద్యోగి మాత్రమే ఉండడంతో మిగిలిన వారు ఎక్కడని ప్రశ్నించారు. ఫీల్డ్‌కు వెళ్లారని తెలిపారు మీ కార్యాలయంపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్ప వని హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రంలో కాలం చెల్లిన యూరియా బస్తాలు చూసి ఇదేంటని సిబ్బందిని ప్రశ్నించారు. అధికారులకు తెలిసిన అక్కడ సిబ్బంది పట్టించుకోవడంలేదని చెప్పడంతో వెంటనే అవన్నీ తీసివేసి కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచాలని మరోసారి ఇలాంటివి కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని రైతు భరోసా సిబ్బంది, సంబంధిత వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు వేసిన వ్యాక్సిలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న సమస్యల గురించి సిబ్బంది ఎమ్మెల్యేకు తెలపడంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అక్కడినుంచి మోడల్ స్కూల్ కి వెళ్లిన ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో పనిచేయని ఆర్వో వాటర్ ప్లాంట్ పై ప్రిన్సిపాల్‌ని ప్రశ్నించారు. విద్యార్థులకు మంచి నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్లాంట్లు ఎలా వృధాగా వదిలేస్తారని వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. పాఠశాలలో ఉన్న ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని సూచించారు. టిడిపి నాయకులు సాంబశివా రెడ్డి, తుగ్గలి నాగేంద్ర మనోహర్ చౌదరి తదితరులు ఉన్నారు.

యురేనియం త్రవ్వకాలు జరగడం లేదు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : యురేనియం లభ్యత, పరిశోధన కోసం ఎలాంటి బోర్ల త్రవ్వకాలు జరగడం లేదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష బుధవారం ఒక ప్రకటనలో కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ చుట్టుప్రక్కల గ్రామాలప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాబట్టి ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కలెక్టర్ కోరారు. ఎలాంటి వదంతులను, అసత్య ప్రచారాలను నమ్మవద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ చుటుప్రక్కల గ్రామాల ప్రజలు యురేనియం లభ్యత కోసం బోర్ల త్రవ్వకాలకు వ్యతిరేకంగా చేపడుతున్న నిరసనలు, ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు జరగడంతో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శులు నారాయణ స్వామి, రాజునాయక్, కార్తీక్, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో హేమ సుందర్‌లు మంగళవారం నియోజకవర్గ కేంద్రం అయిన పత్తికొండ టీడీపీ కార్యాలయంలో మాజీ శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ కలసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్యాం కుమార్ తుగ్గలి నాగేంద్రులు మాట్లాడుతూ గ్రామాల సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, ఏపిఓ హేమసుందర్‌లు సక్రమంగా విధులు నిర్వహించి ప్రజలకు చేదోడు వాదోడుగా నిలవాలని, గ్రామాభివృద్ధికి కావలసిన సదుపాయాలు ప్రజలకు సమకూర్చాలని తెలిపారు. గ్రామ ప్రజల అభివృద్ధికి మీ వెన్నుంటే మీకు సహాయంగా తోడ్పాటున అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి వెంకట్ స్వామి, మాజీ ఎంపీపీ గురుస్వామి, వెంకటపతిలు పాల్గొన్నారు.

యురేనియం తవ్వకాలపై దుష్ప్రచారం ఆపాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కప్పట్రాళ్లలో యురేనియం తవ్వకాలు చేపడుతున్నారని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకు రావలన్న దురుద్దేశంతోనే వైసిపి నాయకులు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. యురేనియం లభ్యత, పరిశోధన కోసం ఎలాంటి బోర్ల తవ్వకాలు జరగడం లేదని ఎంపి స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని, వదంతులు, అసత్య ప్రచారలను నమ్మవద్దని కప్పట్రాళ్ల ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

మిగిలిన పారామెడికల్ కోర్సులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: మొదటి రెండు ఫేజ్ లలో భర్తీకాని 7 సీట్లకుకి మూడవ ఫేజ్ అడ్మిషన్‌ల కోసం ఈనెల 14 న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ బుదవారం ఒక ప్రకట నలో తెలిపారు. గతంలో 3వ ఫేజ్ కౌన్సెలింగ్ ఈనెల 8 వతేది ప్రక టించడం జరిగింది అని, అది ఈ 14 తేదీకి మార్చడం జరిగింది అని తెలిపారు. విద్యార్థులు అన్ని ఓరిజినల్ సర్టిఫికెట్‌లతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. మూడవ ఫేజ్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులలో రోస్టర్ అభ్యర్థులు లభించక పోతే మొదటి, రెండవ ఫేజ్ లలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కూడా ఈ కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చునని తెలిపారు. తదుపరి రోస్టర్‌కు స్లయిడింగ్‌లో అభ్యర్థులను సెలెక్ట్ చేయడం జరుగుతుంది అని తెలిపారు.

పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర -చిప్పగిరి: రైతులు సాగు చేసే పంటలపై అవగాహన ఉండాలని జిల్లా రైతు శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బెల్దోన గ్రామం నందు మండల వ్యవసాయ అధికారిని జయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు సాగు చేసిన పంటలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే పంటలు మంచి దిగుబడి నిస్తాయన్నారు. కంది, మిరప, పప్పు సెనగ పంటల సాగుపై రైతులకు సలహాలు సూచనలు తెలిపారు. సాగు చేసిన పంటలకు పురుగులు ఆశించకుండా సరైన సమయంలో ఎప్పటికప్పుడు పురుగుల మందు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలోయం విఈఓ జ్యోతిర్మాయి పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు, సుంకేసుల జలాశయం నుండి మునగాలపాడు సంబర్ స్టోరేజ్ ట్యాంకు వరకు రూ.82 కోట్లతో నిర్మిస్తున్న పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదేశించారు. బుధవారం సుంకేసుల జలాశయం వద్ద ఇంటెక్ వెల్, పైప్‌లైన్ పనులను కమిషనర్ పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి, జలాశయం నీటి సామర్థ్యం, ఎస్ఎస్ ట్యాంకుకు సరఫరా వంటి వివరాలను కమిషనర్ అడిగితెలుసుకున్నారు. అలాగే రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ నదిని కమిషనర్ పరిశీలించారు. నదిని శుభ్రంగా ఉంచాలని, అనవసరమైన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్, డిఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ నాగశేఖర్, ఏజెన్సీ ఇంజినీర్ సుబ్బయ్య, నగరపాలక ట్రైనీ ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని కోరుచూ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ లాంతర్లతో నిరసన కార్యక్రమం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పి.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రిక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుచూ కర్నూలు నగరము నందలి కొత్త బస్టాండ్ ఎదురుగా ఎస్ఏపి క్యాంప్ వక్కన గల విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం ముందు లాంతర్లతో నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమమును విజయవంతం చేయాలని మురళీకృష్ణ కోరారు.

జాబ్ మేళా ద్వారా అభ్యర్థులు ఎంపిక : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 5న నిర్వహించిన జాబ్ మేళాలో 32 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ 5వ తేదీ న నగరంలో నిర్వహించిన జాబ్ మేళాకు 95 మంది అభ్యర్థులు హాజరు అయ్యారాన్నారు. టాటా క్యాపిటల్, ఎస్ వి సి సినిమాస్, శ్రీ రామ్ చిట్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు జాబ్ మేళా ద్వారా తమ కంపెనీ అవసరాలకు సరిపడ విద్యార్హతలు ఉన్న 32 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. టాటా క్యాపిటల్ కంపెనీ రూ.20 వేల వేతనంతో మేనేజర్ పోస్ట్‌కు ఒకర్ని, రూ.16400 వేతనంతో క్రెడిట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 12 మందిని మొత్తం 13 మందిని ఎంపిక చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఎస్‌విసి సినిమాస్ కంపెనీ రూ.13 వేల వేతనంతో ఆపరేషన్ అసోసియేట్ పోస్టులకు 6 మందిని, శ్రీ రామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.15 వేల వేతనంతో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 13 మందిని ఎంపిక చేసుకున్నాయని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళాల్లో పాల్గొని యువత ఉపాధి అవకాశాలను పొందాలని కలెక్టర్ కోరారు.

నాన్న అభివృద్ధి చేస్తే, నేను కొనసాగిస్తున్నా- ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందవరం: మండలంలోని గ్రామాల అభివృద్ధిని తన తండ్రి బివి మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారని, అదే అభివృద్ధిని తాను కొనసాగిస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం పొనకలదిన్నెలో గ్రామ పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాన్న ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కాలంలో మాత్రమే మండలం అభివృద్ధి పథంలో నడిచిందని, కాంగ్రెస, వైకాపా ఎమ్మెల్యేల కాలంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. పొనకలదిన్నె గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళిక సిద్ధం చేశామని, ఎన్నికల వరకే రాజకీయమని, అందరికి అన్ని పనులు చేయాడమే తన కర్తవ్యం అని అన్నారు. గ్రామానికి జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 29లక్షలతో 290 ఇంటింటికి కుళాయి వేసి తాగునీరు అందిస్తామని, ఓహెచ్ఎస్ ట్యాంక్‌ను నిర్మిస్తామన్నారు. కొత్త ఇల్లు కట్టుకోవాలనే వాళ్ళు డిసెంబర్ లోపు దరఖాస్తు చేసుకోవలన్నారు. గ్రామ స్మశానం దగ్గర ట్యాంక్ కట్టి, మోటార్ ఏర్పాటు చేసి, గ్రావెల్ రోడ్డు వేయాలని ఆదేశించారు.,ఉద్యగులంటే తనకు ప్రేమే కానీ ప్రజలకు సేవ చేయక పోతే ఇంటికి పంపిస్తానని, త్వరలోనే ఇంటి పట్టాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకురాలు శాంతమ్మ, ముగతి ఈరన్న గౌడ్, యువ నాయకులు రఘు, లక్ష్మి కాంత్, శ్రీరాములు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు రాజన్న, క్లస్టర్ ఇన్చార్జిల్ ధర్మపురం గోపాల్, కాశీంవలి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పంటల భీమను రైతులే చెల్లించాలి

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని రైతులు రబి సీజన్లో పండించిన పంటలకు పంటల బీమా పథకం కింద సహాయం పొందడానికి రైతులే బీమా డబ్బులు కట్టుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ అన్నారు. రైతు సేవ కేంద్రంలో బుధవారం మండలంలోని ఏఈవోలు, ఎంపీఈవోలు, వీఏఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీమా చెల్లించే చివరి తేదీ డిసెంబర్ 31 తేదీ కల్లా రైతులు భీమ కట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి శనగ, వరి, జొన్న, వేరుశనగ, ఉల్లి పంటలు వస్తాయని టమాటా పంట వాతావరణ బీమా పథకం కింద వస్తుందని బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులకు బ్యాంకు అధికారులే బీమా కట్టించుకుంటారని ఇతర రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా లేక రైతు సేవ కేంద్రాల్లో భీమా డబ్బులు కట్టుకోవాల్సి వస్తుందని అన్నారు. సమావేశంలో ఏ ఈ ఓ విరుపాక్షి, ఎంపీఈవోలు నరసింహులు, ఉత్తరన్న, అంజి, వీఏఓలు తస్లీమా, మణిశ్రీ, సుంకమ్మ, పార్వతి బాయ్, సుభాన్, పాల్గొన్నారు

వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలను తప్పక అనుసరించాలని కర్నూలు ఏడిఏ ఎస్ సాలు రెడ్డి అన్నారు. మండలంలోని మారం దొడ్డి, పోలకల్ గ్రామాలలో బుధ వారం మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన పొలం పిలుస్తుందనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడీఏ సాలు రెడ్డి మరియు డిఆర్‌సిఏడిఏవై అన్నపూర్ణాదేవి హాజరై వారు మాట్లాడుతూ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని గురించి రైతులకు క్షేత్రస్థాయిలో వారు వివరించారు. వ్యవసాయ సిబ్బంది విహెచ్ఎ, చెంచురాజు ఎంపీవోలు వెంకటేశ్వర్లు, భాస్కర్ రైతు జక్రియ, రామాంజ నేయులు సర్పంచు శాంతమ్మ, ఎంపీటీసీ మహేశ్వరమ్మ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పత్తికొండ: డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి కోరారు. బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు తమ పరిధిలో రాజీ అయ్యే అవకాశం ఉన్న కేసులను గుర్తించి, కక్షిదారులతో మాట్లాడి వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేశ్, కోశాధికారి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు రవికుమార్, సహాయ కార్యదర్శి వాసు, న్యాయవాదులు ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, సురేష్ కుమార్, సత్య నారాయణ, హుల్తెన్న, ఈరన్న, నాగభూషణరెడ్డి, రమేష్ బాబు, మల్లికార్జున, నాగేష్, నరసింహయ్య, సురేంద్ర, జటంగిరాజు, నారాయణ స్వామి, ప్రసాద్ బాబు, దామోదర ఆచారి, పాల్గొన్నారు.

బ్రహ్మగుండం దేవస్థాన అభివృద్ధికి నిధుల కేటాయించాలి

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండలంలోని హిందువులకు ఇష్టమైన శివుని దేవాలయమైన పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రహ్మగుండా శైవ క్షేత్రం దేవాలయ అభివృద్ధికి నిధులను వెంటనే కేటాయించాలని, గుడిని అభివృద్ధి చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కార్తీక మాసం భక్తుల సౌకర్యాల గురించి తెలుసుకునేందుకు సిపిఐ మండల నాయకులు బ్రహ్మగుండం దేవాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, మండల సహాయ కార్యదర్శి చిన్నమాదులు, రైతు సంఘం మండల కార్యదర్శి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిలిపి కృష్ణలు పాల్గొన్నారు. మండల కార్యదర్శి పి కృష్ణ మాట్లాడుతూ కార్తీకమాసంలో చాలామంది భక్తులు కార్తీక్ స్నానాలు ఆచరించేందుకు బ్రహ్మగుండం దేవాలయానికి భక్తిశ్రద్ధలతో వెళ్తూ ఉంటారని, దేవాలయ అధికారు సరైన సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందడం, వల్ల దేవాలయ అధికారుల నిర్లక్ష్యం వల్ల 25 ఏళ్ల యువకుడు ప్రాణాలుకోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి దేవాలయ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. బ్రహ్మగుండం దేవాలయానికి ఎంత మన్యం భూమి ఉంది, హుండీ ఆదాయం ఎంత,వాటి నుండి భక్తుల సౌకర్యార్థం ఎంత ఖర్చు చేస్తున్నారు. కోనేరులో సరైన వసతులు లేక పాకర పేరుకుపై ఉండిందని దాన్ని శుభ్రం చేయడంలో ఆలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దాంతోపాటు శైవ క్షేత్రాన్ని సందర్శించి.స్నానలు ఆచరించిన వారికి ముఖ్యంగా మహిళలకి దుస్తులు మార్చుకునేందుకు సౌకర్యాలు లేని దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. బ్రహ్మగుండం సత్రంలో కనీసం మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడంతో దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, భక్తుల సమస్యల పరిష్కరించడంలో ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఇలాంటి ఈవోలు ఉన్నంతకాలం దేవాలయాల అభివృద్ధి జరగవని కావున ఈవోను వెంటనే ఆ పదవి నుండి తొలగించి భక్తుల సౌకర్యం కోసం దేవస్థాన భూములను కాపాడి ఆదాయ మార్గాలు పెంచి దేవస్థాన అభివృద్ధికి పాటుపడే వారిని ఈవోగా నియమించాలన్నారు. దాంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మగుండం దేవాలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే బీవీకి సన్మానం

విశాలాంధ్ర - నందవరం : మండల పరిధిలోని పొనకల దిన్నే గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే బివిని నాయి బ్రాహ్మణ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పొనకలదిన్నే రాజన్న తన నివాసానికి ఆహ్వానించారు. రాజన్న కుటుంబ సభ్యులు శాలువా, పూల మాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు రాజకీయంగా పెద్ద పీట వేసిందని, ఎమ్మెల్యే బివిజే కూడా నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటూ రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంతమంది నాయి బ్రాహ్మణ ఉన్న అధ్యక్షులుగా నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డమ్మ, నరసింహులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com, బ్రాంచ్ కార్యాలయం: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ క్రింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(ల)పై హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు. మీ రుణాలు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందువలన ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇప్పుట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

వ.సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం.	ఎన్‌పిఎ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	"1. శ్రీమతి దారం వెంకటరమణమ్మ భర్త డి.జయప్రసాద్ (రుణగ్రహీత) 2. శ్రీ డి.జయప్రసాద్ తండ్రి డి.నాగన్న (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: హెచ్.నం: 5/56, మిలిటరీ కాలనీ, నందవల్లి (వి), కర్నూలు జిల్లా, పిన్ కోడ్: 518452. అప్లికేషన్ నెం.లు: AP/KUR/KURL/A000000793".	05.09.2024	01.11.2024 & తేదీ :29.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.7,72,906/- (ఏడు లక్షల డెబ్బైరెండు వేల తొమ్మిది వందల ఆరు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "కర్నూలు జిల్లా మరియు మండలం, ఎస్.ఆర్.ఓ. మరియు ఆర్.ఓ. కర్నూలు, నందవల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రుద్రవరం మజారా, సర్వే నం:226లో 91.66 చదరపు గజాల కొలత ఇంటి నం: 5-56సి (అసెస్‌మెంట్ నం: 210), ఎస్.ఎఫ్, గ్రౌండ్ ఫ్లోర్ యొక్క ఆస్తి మొత్తంగా. రిజిస్టర్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం: 13573/2022 లో పేర్కొన్న హద్దులు: తూర్పు: జె.రంగస్వామి ఇల్లు, పడమర: రాస్తా, ఉత్తరం: డి.సుబ్బన్న ఇల్లు, దక్షిణం: పురుషోత్తం ఇల్లు"		
2	"1. శ్రీ బగిడి రాఘవేంద్ర తండ్రి బి.నాగేంద్రప్ప (రుణగ్రహీత), 2. శ్రీమతి బగిడి రోజా భర్త బి.రాఘవేంద్ర (సహ-రుణగ్రహీత), ఇద్దరూ నివసించునది: హెచ్.నం: 9/1185, ఎన్‌టీఆర్ కాలనీ, యెమ్మిగనూరు (వి), కర్నూలు జిల్లా, పిన్‌కోడ్: 518360. అప్లికేషన్ నం.లు: AP/KUR/YMGR/A000000014AND CO/CPC/CPOF/A000001527"	05.09.2024	01.11.2024 & తేదీ :30.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.11,10,706/- (పదకొండు లక్షల పదివేల ఏడువందల ఆరు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: "కర్నూలు జిల్లా ఆర్.ఓ. కర్నూలు, ఎస్.ఆర్.ఓ యెమ్మిగనూరు, యెమ్మిగనూరు పట్టణం మరియు మండలం,వార్డ్ నం: 9లో ఉన్న సర్వే నం:92/ఏ2, పైకి, లో 65.84 చదరపు గజాలు కొలత ప్లాట్ నం:349పై గల హౌస్ నెం: 9/1185 (దక్షిణభాగం) మొత్తంగా. హద్దులు: తూర్పు: ఫాతిమా యొక్క హౌస్ నం: 9/1184, పడమర: సయ్యద్ మహమ్మద్ యొక్క హౌస్ నం: 9/1186, సి షెడ్యూలులో పేర్కొన్న వాటా, ఉత్తరం: సి షెడ్యూల్ ప్రకారం రాజు ఇల్లు మరియు రోడ్డు, దక్షిణం: నరసన్నకు చెందిన హౌస్ నం: 9/1168."		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 07.11.2024, ప్రదేశము : కర్నూలు — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రీసర్వే సమస్యలు పరిష్కరించి, అండగా నిలవాలి

విశాలాంధ్ర -కల్లూరు: గత ప్రభుత్వంలో రీసర్వే చేపట్టినప్పుడు రైతుల భూముల వివరాలు ఇష్టానుసారంగా నమోదు చేసి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేశారని, ఆ సమస్య నుండి విముక్తి చేసి యధావిధిగా రైతుల భూములు ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని చిన్నటేకూరు గ్రామానికి చెందిన పెద్దలు, రైతులు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కె.రామాంజనేయులు పాల్గొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతుల వినతులను స్వీకరించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల మాజీ ఉపాధ్యక్షులు కే రామాంజనేయులు మాట్లాడుతూ రి సర్వేలో భూములు ఇష్టానుసారంగా ఉమ్మడి ఎల్పీ నెంబర్లు సరిహద్దురాల తప్పుడు వివరాలు సృష్టించి గ్రామంలో లేని కొత్త వ్యక్తుల పేర్లపై కూడా భూములు ఎక్కించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు పూర్తికాకముందే రైతు సమస్యలను ఎరిగి రీసర్వేలో జరిగిన లోట్లు పాట్లను సరిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి వాటి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తుందని అందులో భాగంగానే చిన్నటేకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ లక్ష్మన్న, ఎంపీటీసీ నక్క స్వామన్న, టిడిపి నాయకులు మాజీ మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు, జనసేన పార్టీ నాయకులు బజారు, గ్రామ పెద్దలు ఉరుకుంద నారాయణ, కొండ సుబ్బారెడ్డి, శ్రీనివాస గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, వీఆర్వో రామాంజనేయులు, రామకృష్ణ, గ్రామ మైనార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రహదారిలేని గ్రామాలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర -జిల్లా పరిషత్ కర్నూలు : జిల్లాలో ఇప్పటి వరకు కనీస రహదారి లేని గ్రామాలకు ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ రాజ్ ఎస్ఈ వి.రామ చంద్రారెడ్డి తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలే౼రులతో మాట్లాడారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ. 71.04 కోట్లతో 837 పనులు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 30 గ్రామా లకు కనీస రోడ్లు సౌకర్యం లేనట్లుగా గుర్తించామని తెలిపారు. 19 గ్రామీణ ప్రాంతాలకు తొలి విడతగా ఎంజిఎన్ ఆర్ఈ జిఎస్ నిధులతో రహదారి నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు. డిసెంబర్ చివరి నాటికలా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, సంక్రాంతి లోపు పూర్తి చేసి ప్రారంభించేలా సిద్ధం చేస్తామని తెలిపారు.

స్కిల్ సెన్సెస్‌పై శిక్షణ

విశాలాంధ్ర- కల్లూరు: మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో స్కిల్ సెన్సెస్ ట్రైనింగ్ కల్లూరు మండలం లోగల సచివాలయ సిబ్బంది అందరికీ అధికారుల ఆదేశంల మేరకు ఎంపీడీవో జిఎస్ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 50 శాతం మంది, సాయంత్రం 50 శాతం మందిగా విభజించి రెండు విడతలుగా ఇవ్వడం జరిగినది. 90 మందికి పైగా సిబ్బంది ట్రైనింగ్ నందు పాల్గొన్నారు

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 07, నవంబర్ 2024

దేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర టీడీపీదే : ఎంపీ

- కార్యకర్తల సంక్షేమం కోసం నిధి ఏర్పాటు
- టిడిపిలో చేరిన రోళ్లపాడు సర్పంచ్ వెంకట్ రెడ్డి
- ఎంపీ సమక్షంలో 300 మంది టిడిపిలో చేరిక

విశాలాంధ్ర – మిడుతూరు : దేశ రాజకీయాల్లో టిడిపి ముఖ్యపాత్ర వహించిందని దివంగత ఎన్టీ రామారావు, చంద్రబాబు ప్రజలతో మమేకమై ప్రజల అభివృద్ధి కోసం ప్రజల బాగోగుల కోసం వారి ఆలోచన కోసం పాటుపడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రోళ్ళపాడు గ్రామ సర్పంచ్ పేరెడ్డి వెంకట్ రెడ్డి, బరక సంజీవ రాయుడు స్వామి దేవస్థానం చైర్మన్ పేరెడ్డి మురళీమోహన్ రెడ్డిలు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కి పేరెడ్డి బ్రదర్స్ పుష్పగుచ్చం అందజేసి భాజా భజంత్రీలతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం రాజకీయాలు చూశారు. అలాంటి రాజకీయాలు నేను చేయను. ఒవను రాజకీయాలు చేయాలి అంటే ప్రజల కోసం కార్యకర్తల కోసం రాజకీయం చేస్తానని నాకోసం మాత్రం కాదన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేవని, గ్రామాలలో అభివృద్ధి పనులు జరగలేదని సర్పంచులకు ఒక్క రూపాయి అయినా నిధులు మంజూరు కాలేదని, కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిధులు మంజూరు చేస్తున్న గ్రామ అభివృద్ధికి ఒక రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవు అన్నారు. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ నిధులు ఒక రూపాయి పక్కదారి మళ్లించిన వారి తాట తీస్తాడని. పంచాయతీరాజ్ వారిపై ఎవరైనా ఫిర్యాదు చేసినా తప్పు చేశారని తెలిసిన వారి జీవితాలు నాశనమవుతాయన్నారు. చంద్రబాబు, లోకేష్ దేశ విదేశాలు తిరిగి కేవలం నాలుగు నెలల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వందల కంపెనీలు ఏపీకి తీసుకురావడం జరిగింది అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే పెన్షన్లు పెంచడం, దీపావళి కానుక సిలిండర్లు పంపిణీ చేయడం రెండు మూడు నెలల్లో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రోళ్ళపాడు గ్రామానికి సెల్ టవర్, స్మశానంతో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్‌కు సూచించారు. పార్టీ కార్యకర్తల కోసం నారా లోకేష్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశారని వంద రూపాయలు చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చు అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తుందన్నారు. అనంతరం టీడీపీలో గ్రామానికి చెందిన 300 మంది ఎంపీ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, తరిగోపుల నాగేశ్వరరావు, వంగాల సీతారామిరెడ్డి, రమణారెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సుందరీకరణకు సహకరించండి

విశాలాంధ్ర–హెూళగుంద: హెూళగుంద గ్రామ సుందరీకరణకు ప్రజలందరూ సహకరించాలని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ విజ్ఞప్తి చేశారు. ఘన వ్యర్థ పదార్థాల నిల్వ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో కేంద్రంచుట్టూ కంచెను ఏర్పాటు చేస్తామని, కొత్త భవనం నిర్మిస్తామని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా పారిశుద్ధ కార్మికుల ద్వారా తడి చెత్త, పొడి చెత్త ఎత్తి వేస్తున్నామని ప్రజలు ఇంటిలోని చెత్తను ప్లాస్టిక్ కవర్లో కానీ, సంచుల్లో కానీ, గంపల్లో కానీ నిల్వ ఉంచుకుంటే ఇంటి ముందర వచ్చే పంచాయతీ ట్రాక్టర్ లేక ఆటోలు, రిక్షాల్లో వేస్తే చెత్తను దూరం గా తరలిస్తామని అన్నారు. కేంద్రం చుట్టూ జంగిల్ క్లియరెన్స్ చేయడం జరిగింది అని ఎనిమిది మంది గ్రీన్ అంబాసిడర్ కార్మికులను నియమించుకున్నామని, వీరి ద్వారా పారిశుధ్యం తొలగించడానికి అనుకూలమవుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు సక్రమంగా త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని వీధి దీపాలు వెలిగల చూస్తున్నామని అన్నారు. ఉరవకొండ స్వామి మఠం వద్ద కొత్తగా సిసి రోడ్డు వేస్తున్నామని అలాగే 50 లక్షల రూపాయలతో పల్లె పండుగ రోడ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. గ్రామ సమస్యలు ఏమైనా ఉన్నా సరే సర్పంచ్ దృష్టికి లేక తన దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు సకాలంలో ఇంటి గుత్తను, కుళాయి గుప్తా, అంగళ్ళ లైసెన్సులు కట్టి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. బిల్ కలెక్టర్‌లకు కొత్తగా బ్యాగులు కొనుగోలు చేశామని, మెటీరియల్ పంపిణీ చేశామని అన్నారు. సమావేశంలో వైకాపా నాయకుడు పంప పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర – ఆత్మకూర్ రూరల్: మండల పరిధిలోని కరివేన గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ, పట్టు పరిశ్రమ శాఖ ఏడిఏ నాగేష్, పశుసంవర్ధక శాఖ అధికారి అరుణ, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఉద్యానవన శాఖ ఎంపీఈఓ శ్రీనివాసులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్నటువంటి మినుము పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు.

సత్తా సాటిన పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్: పట్టణంలోని క్రాంతి నగర్ శ్రీ శాంతినికేతన్ సిబిఎస్ఈ విద్యార్థులు కె.మోహిత్ కుమార్ రెడ్డి, ఎస్. వెంకట మహేష్‌లు స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు ఈనెల 5వ తేదీన కర్నూలు నందు నిర్వహించిన అండర్- 14 క్రికెట్ విభాగంలో పాల్గొని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన తమ విద్యార్థులకు తమ పాఠశాల నందు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్ల దుతూ ఇలాంటి క్రీడలు విద్యార్థుల్లో శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్రీడలలో పాల్గొన్న విద్యా ర్థుల భవిష్యత్తు ఉద్యోగ జీవితానికి ఎంతగానో తోడ్పడతా యన్నారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 25వ తేదీన అమలాపురంలో జరిగే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొం టారని తెలియజేశారు. జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కాబడిన విద్యా ర్థులను, కోచ్ ఎస్ఎం ఫరూక్‌లను చైర్మన్ అభినందించారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: మండల పరిధిలోని కంపమల్ల, భీముని పాదు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వ హించారు. మండల వ్యవసాయ అధికారి నిరంజన్ మాట్లాడుతూ రబిలో గ్రామం యూనిట్‌గా సెనగ పంట, వరి, జొన్న మినుము పంటలు మండలం యూనిట్‌గా, వేరుశనగ, ఉల్లి పంటలు జిల్లా యూనిట్ గా దిగుబడి ఆధారిత పంటల బీమా నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రబీ పంటల బీమా ప్రీమియం రైతులు స్వచ్ఛందంగా బ్యాంకులను, కామన్ సర్వీస్ సెంటర్లను, గ్రామ సచివాలయాల యందు చెల్లించి రసీదు పొందాలన్నారు. పశుసంవర్ధన్ శాఖ, వ్యవసాయ సిబ్బంది, టిడిపి నాయకుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చెంచుగూడెంలో సమగ్ర సర్వే

విశాలాంధ్ర – చాగలమర్రి: మండలంలోని డి.వనిపెంట చెంచుగూడెంలో బుధవారం సమగ్ర సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి ఫైరోజ్ బేగం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెంచుల సమగ్రా భివృద్ధిపై సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఈ సర్వేలో భాగంగా చెంచులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. చెంచుల ఇళ్లలో మౌలిక సదుపాయాలు, టాయిలెట్ వసతులు, రోడ్లు, తాగునీరు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రెవెన్యూపరమైన భూస్యలుతదితర అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో సమస్యలను గుర్తించి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిపి ఆనంద్, ఈవో శివ, ఏహెచ్ఏ ప్రదీప్, విహెచ్ఏ ప్రసాద్ పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు

విశాలాంధ్ర – చాగలమర్రి : పంటల సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించే ఉద్దేశంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలిపారు. బుధవారం మండలంలోని గొట్లూరు, మద్దూరు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ గొట్లురు గ్రామ పరిధిలో శనగ పంట అధికముగా సాగు చేస్తారు కనుక శనగ పంటలో పురుగులు మరియు తెగుళ్ళ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

విశాలాంధ్ర – బనగానపల్లె: గత ప్రభుత్వంలోని రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడమైనదని ఆర్ఐ రాఘవేంద్ర అన్నారు. బుధవారం మిట్టపల్లె గ్రామంలో గత ప్రభుత్వంలో రిసర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి వినతులు రైతులు నుండి శివాలయం వద్ద స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాఘవేంద్ర మాట్లాడుతూ రైతుల ఇచ్చిన వినతులను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గీతా గాయత్రి, గ్రామ సర్వే ర్ తనుజ, వీఆర్వో మధు, గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి, గ్రామ నాయకులు మహానంద్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, గుండం విజయ నాగేశ్వర్ రెడ్డి, రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కుళాయి రెడ్డి, శేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, గుండం హరికృష్ణ రెడ్డి, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెకెసి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. ఈ మెగా జాబ్ మేళ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత ప్రారంభించి మాట్లాడుతూ ఉద్యోగం చిన్నదా, పెద్దదా అని సందేహించకుండా ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యం పెంచుకుంటే వేతనాలు పెరుగుతాయన్నారు. ఈ జాబ్ మేళా తో నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.ఈ మేళాకు జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి 122 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా 60 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్, సమన్వయకర్త డాక్టర్ బడే సాహెబ్, జేకేసీ సమన్వయకర్త జి.సీతమ్మ, జేకేసీ మెంటార్ ఉమా శంకర్, కంపెనీ ప్రతినిధులు కుప్పన్, వేణుగోపాల్, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రవాహం అధికం.. పంటకు నష్టం

విశాలాంధ్ర – చాగలమర్రి : రాయలసీమలో ప్రధాన తాగు,సాగు నీటి వనరుల్లో ఒకటైన తెలుగు గంగ ఆధారంగా ఏటా లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసుకుని జీవిస్తున్నారు. అదే తెలుగు గంగ నీరు మండలంలోని చింతలచెరువు గ్రామ రైతుల పాలిట శాపంగా మారింది. పెద్దవంగలి సమీపంలో లోతు కుంట అలుగును కొందరు రైతులు పగుల గొట్టడం. వల్ల తెలుగు గంగ నీరు అధికంగా కాలువల వెంట ప్రవహిస్తుండ డంతో పంటలన్నీ నీట మునుగుతు న్నాయి. కోతకోసే దశలో ఉన్న వరి పైర్లలో నీరు పారుతుండడంతో తీవ్రంగా నష్టపోతు న్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతలచెరువు గ్రామ పరిధిలో దాదాపు 100ఎకరాల్లో వరి పైరు కోత దశలో ఉంది. పంట పొలాల్లో తెలుగు గంగ నీరు అధికంగా ప్రవహిస్తుండడంతో పంటలు మునిగాయి. గ్రామ పరిధిలోని చీనీ తోటల్లో నీరు నిలవ డంతో చెట్లు కుళ్లిపోతున్నా యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో 80 ఎకరాల్లో పంటలు వేయకుండా బీళ్లుగా ఉం చారు. తెలుగు గంగ ప్రధాన కాలువ 37బ్లాకు ద్వారా నీటిని విడుదల చేయ కుండా నిలిపేసి కొద్ది రోజులు ఉంచితే కోత దశలోని వంటలను కోసుకు నేందుకు వీల వుతుందని రైతులు చెబుతున్నారు. తెలుగు గంగ అధికారులు స్పందించి కాలువలకు నీటినైనా తగ్గించడమా లేక నిలిపేయాలని కోరుతున్నారు.

చేతికొచ్చిన పంట నీటిపాలు – వెంకటేశ్వరెడ్డి, రైతు,చింతలచెరువు: ఎకరానికి దాదాపు రూ.4 వేలకు పైగా ఖర్చు చేసి నాలుగు ఎకరాల్లో వరిని సాగు చేశాను. దాదాపు 3నెలల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పైరు నేడు చేతికొచ్చే దశలో ముంపునకు గురవుతోంది. కోతకోసేందుకు వీల్లేకుండా తెలుగు గంగ నీరు వరి పైరులో మోకాటిలోతుకు పైగా ప్రవహి స్తోంది. అధి కారులు స్పందించి చర్యలు తీసు కోక పోతే చేతికొచ్చిన దిగుబడంతా నీటిపాలవుతుంది.

చీనీ చెట్లు ఎండిపోతున్నాయి – నారాయణరెడ్డి, రైతు, చింతలచెరువు: గ్రామంలో నాలుగు ఎకరాల్లో వరి, మూడు ఎకరాల్లో చీనీ తోటను సాగు చేశాను. తెలుగు గంగ నీరు ప్రవాహం అధికమవడంతో పంట కాలువలపై నుంచి నీరు పొలాల్లో ప్రవహిస్తుండడంతో చీనీ చెట్లు వేర్లు కుళ్లి ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. మొత్తం నీరు నిల్వ ఉండడంతో పొలం జోము పట్టి తీవ్రంగా నష్టపోతున్నాం. అధికారులు రైతులనుఆదుకోవాలి.

విద్యార్థులు సత్ప్రవర్తనతో విద్యలో రాణించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర –పాణ్యం: విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉన్నత విద్యలో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన ఫ్రెసర్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డిగ్రీ కళాశాల అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉన్నామన్నారు.కళాశాలకు 5 ఎకరాల స్థలం కేటాయించి సర్వే చేయమని తహసిల్దార్ను ఆదేశించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాన్ని కూడా అలవర్చుకుంటే పోటీ ప్రపంచంలో మంచి ఉద్యోగాలను సాధించగలరన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శివరామిరెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలేజీకి ప్రభుత్వ సహకారంతోపాటు,దాతల సహాయం మరువలేనిదని అన్నారు. కాలేజీలో కంప్యూటర్స్ ల్యాబ్ ఏర్పాటు చేయుటకు ఆర్‌జీఎం విద్యాసంస్థల అధినేత మిద్దె శివరాం సహకారంతో ఐదు కంప్యూటర్స్, ఫర్నిచర్ విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో నంద్యాల గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శశికళ, లెక్చరర్స్ ఫరీదా, రమేష్, సునీత, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ రామన్, హై స్కూల్ హెడ్మాస్టర్ సునీత,సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి,ఎంపిటిసిలు రంగ రమేష్, భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు లాయర్ బాబు, రమణమూర్తి, రాంపుల్లారెడ్డి, గోవింద్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: కార్యకర్తల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల టౌన్ 40 వార్డులో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవిత బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలంటే కచ్చితంగా సభ్యత్వ నమోదు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ హర్షద్, మునియార్ నవాజ్, అబ్బాస్, దర్గా జాఫర్, దర్గా జాహిద్ పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉన్న ముఖ్యమంత్రి బాబు

విశాలాంధ్ర–హెూళగుంద: హెబ్బటంలో బుధవారం రైతు సేవా కేంద్రం ద్వారా హెూండా స్ప్రేయర్లు పంపిణీ కార్యక్రమం రైతులు పూర్తిస్థాయి ధర రూ.22,500 మొత్తం చెల్లించి తీసుకుంటే, రూ.8 వేల సబ్సిడీ డబ్బులు తిరిగి లబ్ధిదారుని ఖాతాకు జమ అవుతుందని హార్టికల్చర్ విలేజ్ ఆఫీసర్ పవన్ తెలియజేశారు. టిడిపి నాయకుడు పకీరప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అండగా ఉన్నారని రైతులకు వ్యవసాయ పనుల కోసం సబ్సిడీ పరికరాలతో పాటు ఎరువులు మందులు అనేక రకాలుగా ఆదుకుంటున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు మేలు చేయడానికి ముఖ్యమంత్రి నిరంతరంగా కష్టపడుతున్నారని రైతులను మేలు కోరేలా ముఖ్యమంత్రి పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. జి.ఈరన్న, పకీరప్ప, లక్ష్మయ్య, వన్నూరప్ప, లబ్ధిదారులు లింగన్న, మహేష్, వెంకోబ, ఎర్రిస్వామి హుస్సేనప్ప పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా అధిక ధరలపై ఆందోళనలు

విశాలాంధ్ర – కోవెలకుంట్ల: పట్టణంలోని స్థానిక రోటరీ క్లబ్ నందు బుధవారం సిపిఎం పార్టీ మూడవ మండల మహాసభ ఎం సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న నిత్యవసర వస్తువుల ధరలు మరియు స్థానిక సమస్యల పైన ఈ ఈనెల 8 నుండి 14 వరకు జాతాలు పాదయాత్రలో నిర్వహించి వచ్చిన సమస్యలపై కలెక్టర్ ఆఫీసు, మండల ఆఫీస్ ముందు ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శిగా ఎం సుధాకర్, కమిటీ సభ్యులుగా వెంకటలక్ష్మి, సరస్వతి, త్యాగరాజు, ఎమ్మెస్ వెంకటేష్, హాకీం, రవికుమార్, రాములమ్మ, రమేష్, సరస్వతి, శివ నాగలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

బస్సు డ్రైవర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్: ఆర్టీసీ బస్సు ప్రయాణమే విద్యార్థులకు సురక్షితమని వెంకటాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకటరమణ అన్నారు. బుధవారం నాడు వెంకటాపురం ఉన్నత పాఠశాల యందు సిద్దాపురం బస్సు డ్రైవర్ షేక్ ఫ్రకృద్దీన్ ను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సిద్దాపురం గ్రామానికి బస్సు సౌకర్యం లేక వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, బడి పిల్లలు, కాలేజీ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడేవారని, విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థులు 4 కిలోమీటర్లు ఎండకు, వానకు కాలినడకన వెంకటాపురం ఉన్నత పాఠశాలకు వచ్చి చదువుకునేవారని, బస్సు సౌకర్యం లేక చాలామంది బాలికలు బడి మానివేయడం జరిగిందని, కొంత మంది విద్యార్థులు ఒక నెలకు రూ.400 డబ్బులు ఇచ్చి ఆటోలో వెంకటా పురం ఉన్నత పాఠశాలకు వచ్చి చదువుకునేవారని, విద్యార్థులు కాలేజీకి, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి ఆత్మకూరు పోవుటకు చాలా ఇబ్బందులు పడేవారని, అది గమనించిన గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జవహర్ నాయక్ సమస్యను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దృష్టికి తీసుకొని పోవడం జరిగిందని, ఎంఎల్ఏ ఆదేశాలతో ఆర్టీసీ అధికారులు సిద్దాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారన్నారు. గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జవహర్ నాయక్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి ఆత్మకూరు ఆర్టీసీ డిపో అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా, సమయపాలన పాటిస్తూ,బస్సు నడ పాలని కోరుతూ ఈరోజు సిద్దాపురం బస్సు డ్రైవర్ షేక్ ఫ్రకృద్దీన్ కి ఉపాధ్యాయునీ ఉపాధ్యా యులు, విద్యార్థులు ఘనంగా దండా, శాలువా, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫోటోతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు కృషి,పట్టుదల, క్రమశిక్షణతో చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు గాలిబ్ అహ్మద్, వలి బాష, రాజా నాయక్,శోభన్ బాబు నాయక్, పుష్పలత, స్నేహలత, సంజమ్మ, పద్మావతి, మంజువాణి, సునితా సత్యవాణి, మల్లేశ్వరి, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – ఆస్పరి: యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో గూడూరులో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవమహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పరమావధిగా ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ 50 వసంతాలు పూరి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9,10 తేదీలలో గూడూరులో గ్లోబల్ హైస్కూల్ నందు స్వర్ణోత్సవ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు అన్నారు. గూడూరులోనే నిర్వహించడానికి ప్రధాన కారణం జిల్లాలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం గూడూరులోనే ఏర్పడడం జరిగిందన్నారు. మండల అధ్యక్షులు రంగన్న, సహాధ్యక్షులు వెంకటన్న, రాజు, జయరాంలు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కించేందుకే గ్రామ సభలు

విశాలాంధ్ర – పెద్దకడబూరు : భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ శ్రీనాథ్ స్పష్టం చేశారు. బుధవారం మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ శ్రీనాథ్ మాట్లాడుతూ రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలను గ్రామసభల ద్వారా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రైతులు తమ భూ సమస్యలపై సరియైన పత్రాలతో దరఖాస్తు సమర్పించాలని కోరారు. రైతులు గ్రామసభకు సమర్పించిన వినతులను 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతుల సమస్యలను తెలుసుకుని, రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ తేజస్విని, వీఆర్వోలు ఆదెప్ప, నారాయణరెడ్డి, మాదన్న, శ్రీనివాసులు, గురురాజ రావు, గ్రామ సర్వేయర్లు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

నైపుణ్య గణనను పకడ్బందీగా చేపట్టాలి

విశాలాంధ్ర – పెద్దకడబూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చేపట్టనున్న స్కిల్ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని శిక్షలు హరిబాబు, శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి స్కిల్ సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సర్వేపై విధి విధానాలను వివరించారు. ఉద్యోగులు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను నమోదు చేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లపై అక్రమ తొలగింపులు సరికాదు

విశాలాంధ్ర – సి బెళగల్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వారిపై అక్రమ తొలగింపులు ఏమాత్రం తగదని సిఐటియు డివిజన్ నాయకులు మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మండల అభివృద్ధి కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీనివాసులుకు మండల ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లతో వెళ్లి వినతి పత్రాన్ని అందించారు. మాట్లాడుతూ ఇక్కడే ఈ చిరుద్యోగాన్ని నమ్ముకొని నమ్మకంగా ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేస్తున్నారని, ఎలాంటి పొరపాట్లకు తావు లేదని అయినా రాజీనామా చేసి వెళ్లిపోవాలని ఒత్తిళ్లకు గురి చేయడం, వేధింపులు, దుష్ప్రచారాల వంటివి చేయటం తగదని అన్నారు. రాష్ట్రంలో ప్రతి మండలంలో వినతి పత్రాలు అందించడం జరిగిందని ఈ విషయంపై స్పందించాలని, లేదంటే ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌తో పాటు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో కొండచిలువ హల్చల్

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని అడ్డవాగు సమీపంలో పాత జాతీయ రహదారిపై కొండచిలువ హల్చల్ చేసింది. స్థానిక అడ్డవాగు సమీపంలో గత రాత్రి దాదాపు 10 అడుగుల కొండచిలువ రహదారిపై హల్ చల్ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేసింది. స్థానికులు ఎవరికి ఏప్రమాదం జరుగుతుందోనని కొండచిలువను కొట్టి చంపారు.

వైసీపీ కౌన్సిలర్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల పట్టణ 4 వార్డు వైసిపికి చెందిన కౌన్సిలర్ తబ్రేజ్ టిడిపిలో చేరారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 4 వార్డ్ టిడిపి ఇంచార్జ్ మజీద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు వైసీపీని వీడే పరిస్థితికి పార్టీ దిగజారిందని, వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలను విస్మరించారని ఆరోపించారు. టిడిపి నాయకులు దియ్యాల రంగప్రసాద్, హరి, మిద్దె ఉసేని, ఉప్పరి సురేష్ కుమార్, అక్బర్, స్వామి నాయక్, భాస్కర్ పాల్గొన్నారు.